Regd No. N. 45 / M. 3813

వి.సి.పత్రికం-

గోలకొండపత్రిక

వార్షికధరలు
ఉచ్ఛల విషాదము ౬ రూ. ఆణాలు.
౫ రూపాయల ౬ అణాలు
గోలకొండ పత్రికాలయం.

హిందువుల పండుగలు కొలది ప్రతులే మిగిలినవి.
మరల అచ్చుకాదు.
వెల రూ. ౧ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్రభాషా జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను శా. శ. ౧౮౬౪ స్వభాను జ్యేష్ఠ బ. ౧౧ [illegible] సోమవారము ● సంచిక ౧౫

టర్కీలో ఘోరమైన భూకంపము.

౧౫౦౦౦ మందికిపైగా మరణించిరని అంచనా

టర్కీలో ఇస్తాంబూలుకు ౬౦ మైళ్ళతూర్పున నుండు ౫౦౦౦౦ మంది జనసంఖ్యగల అడాబజారు పట్టణము భూకంపమువల్ల నాశనమైనదట. ౧౫౦౦౦ మంది చచ్చిపోయిరని అంచనావేయబడినదట. అక్కడి యిండ్లలో నూటికి ౮౦ సర్వనాశనమైనవట, నూటికి ౩౦ భాగన్నములైనవట దానికి సమీపంలోనుండు ౩౬౦౦౦ మంది జనసంఖ్యగల గీవక్ అనుపట్టణములలోకూడ చాలనష్టము కలిగినదట. ఇస్తాంబూలునుండి అంకోరాకు పోవు టెలిఫోను తీగలపై సందేశములు నడుపటకు పోయినవి. జూన్ ౨౦వ తేదిరాత్రి ఇస్తాంబూలునుండి బయలుదేరిన యెక్స్ప్రెస్ మెయిలుబండి ఆగిపోపటనవచ్చెను. ఈవార్త జర్మను రేడియోలో జూను ౨౧వ తేదీన తెలుపబడినట్లు [illegible]నుండి ప్రకటితమైనది.

యుద్ధ సమాచారాలు

విమానాలదాడుల తీవ్రత

ఈవారియుద్ధవార్తలలో చెప్పదగినవి లేవు. [illegible]గాని యుద్ధచర్యలు లేవు బ్రిటిషు విమానాలు మధ్యధరాసముద్ర ప్రదేశములందును, ఇటలీలోను జర్మనీలోను, జర్మనులాక్రమించియున్న యూరపీయదేశాలలోను బర్మాలోను అమెరికా విమానాలుకూడ చేస్తూ [illegible] యుద్ధప్రయత్నాలనుకుంటు వదుస్తూ బాంబులదాడులను తీవ్రముగా చేయుచున్నవి.

రష్యాలోకూడ అన్నిరంగాలలోను [illegible] రష్యనులు జర్మనుసేనలకు నష్టము కలిగించుచుండుటతప్ప ఏపక్షమువారి సేనగాని ముందుకుపోయినట్లు వార్తలులేవు. మాస్కో[illegible] రష్యనులు ఏదోఒక పెద్దయుద్ధ[illegible] సన్నాహాలను చేయుచున్నట్లు జర్మను రేడియోలో ప్రకటించబడినదట.

హిట్లరురష్యాపైకి దండయాత్ర చేసిననాటినుండి రెండేండ్లు పూర్తియైనది. ఈరెండేండ్లలో హతులు, ఖైదీలైనవారలుమొత్తం జర్మనుసేనకు ౬౪ లక్షల మంది యు, రష్యావారిసేనకు హతులు, కాన్పించనివారు కలిసి ౪౨ లక్షలమందియు నష్టమైనట్లు మాస్కో రేడియోలో జూను ౨౨వ తేదీన ప్రకటించబడినదట. జర్మనుసేన ౫౬౫౦౦ తుపాకులను, ౪౨౦౦౦ టాంకులను, ౪౩౦౦౦ విమానాలను కోల్పోయినదట. రష్యావారిసేన ౩౫౦౦౦ తుపాకులను, ౩౦౦౦౦ టాంకులను, ౨౩౦౦౦ విమానాలను కోల్పోయినదట.

జార్జిచక్రవర్తి

జార్జిచక్రవర్తిగారు జూను౨౦ తేదీన మాల్టాద్వీపమునకు వెళ్ళినారు. ఆసమయమునకే అక్కడికి శత్రువిమానాలురాకనుసూచించే హెచ్చరికలు చేయబడినవి. ఒకజర్మనుపక్ష విమానము క్రిందికి కూల్చబడినది.

జార్జిచక్రవర్తిగారు ఉత్తర ఆఫ్రికాకు వెళ్ళి [illegible] బ్రిటిషుసేన నుండియు [illegible] ఘూర్ఖా రెజిమెంటు [illegible] లాల్ బహదూర్ థాపా అను సూబేదారు యొక్క వక్షస్థలము విక్టోరియాక్రాస్ తగిలించి ఆరని ధైర్యసాహసములను ప్రశంసించినారు.

రెండు ఫ్రెంచి పక్షాలవివాదము

డీగాలుగారికిని [illegible] వచ్చిన వివాదములో బ్రిటిషువారును అమెరికావారును ఆయువు ఫ్రెంచి నాయకులమధ్యను వివాదమువల్ల మిత్రపక్షముల యుద్ధ సన్నాహాలకు [illegible] కలుగనీయరాదని [illegible] సమాధానపడవలెనని ఏదో ఒక [illegible] కనపడుచున్నది. దానిపై ప్రస్తుతమునకు ఒక ఏర్పాటు అంగీకరించబడినది. ఆఫ్రికాలో ఉత్తరపశ్చిమభాగములలోని ఫ్రెంచిరాజ్యములలో సేనలకు గిరాడుగారును, [illegible] ఫ్రెంచిసేనలకు గిరాడుగారును నాయకులుగా నుందురు. ఈవిధముగా రెండు ఫ్రెంచిసేనలను ఒక్కటిగా నడుపుటకు అవకాశము కలుగుచున్నదట.

అమెరికాలో తెల్లవారి, నీగ్రోల అల్లరులు

అమెరికాసంయుక్తరాష్ట్రములో డెట్రాయిట్ లో ఒక నీగ్రో ఒక తెల్లవానిపై [illegible] పెద్దకొట్లాటలు జరిగినవి. జూను ౨౧ తేదివరకు ౨౩మంది చచ్చిరి. ౭౦౦మంది గాయపడిరి. ౩౦౦ వరకు కొట్లాటలు జరిగినతర్వాత తుదకు మిలిటరీవారు వచ్చి అల్లరులనణచిరి. చచ్చినవారిలో ఎక్కువమంది నీగ్రోలు. వారలు పోలీసులను ప్రతిఘటించినప్పుడు చచ్చిరి. ఇప్పుడు అల్లరులకు కారణములనుకనుగొనుటకు అధికారులు విచారణలు జరుపుచున్నారు. ౨౨వ తేదీనకూడ అల్లరులు కొద్దిగా జరిగినవి.

అమెరికా బొగ్గుగనుల సమ్మె

అమెరికా సంయుక్తరాష్ట్రములో తుదకు బొగ్గుగనులలో సమ్మెకట్టినవారిని పనులకు పోవలెనని కార్మికనాయకుడగు లూయీగారు ఆదేశమిచ్చినారు. ఈసమ్మెవల్ల ౫లక్షలమంది పనివారలు పనులుమానియుండిరి. యుద్ధకార్మిక సమితి వారు పనివారలకు రోజు ౧కి ౫౦ సెంటులకూలి హెచ్చించవలెనని సూచించిరి. దానికి అంగీకరించినారు. ఈసమ్మెవల్ల అమెరికావారి యుద్ధప్రయత్నానికి ౩౦వేలటన్నుల [illegible] నష్టమైనది.

పసిఫిక్ రంగము

పసిఫిక్ ప్రదేశములో జపానువారి సేనలకు సంబంధించి ఉపయోగించే స్థానములన్నిటిపైనను వారి సేనలకు నష్టములను కలిగించుటకు ఆస్ట్రేలియావారి విమానాలును, అమెరికావారి విమానాలను దెబ్బలను వేయుచున్నవి. జపానువారి విమానాలుకూడ ఆస్ట్రేలియావారియొక్కయు అమెరికావారియొక్కయు సేనలమూలస్థానములపై దెబ్బలను వేయుచున్నవి.

న్యూగినిలో న్యూబ్రిటను ఆస్ట్రేలియా మిత్రమండలి స్థానములపైకి జపానీసుసేన దెబ్బవేయబోగా చాలనష్టములతో తరుముకొట్టివేయబడినది.

చైనా

చైనాలో మధ్యదేశీ క్వాన్గటుంగాప్రాంతీయులలో [illegible] తరిమివేయబడినవి. తర్వాత చైనీసుసేనలు [illegible] ముఖ్యస్థానాలను పట్టుకొనినారు.

ఫోర్డు మోటారు కంపెనీలో సమ్మె

అమెరికాలో ఫోర్డుమోటారు కంపెనీ [illegible] అనేకపదార్థాల యంత్రశాలలో నుండి జూను ౨౧వ తేదీన సుమారు వెయ్యిమంది పనివారలు గత శనివారము సమ్మెలో పనులు మానివేసిరి. [illegible] కంపెనీవారి విమానవస్తువులు యంత్రశాలలో కొన్నిట్లలో సేనలు అక్కడికి పంపించబడినవి.

కావలెను

మిడిల్‌స్కూలులో చదువు చెప్పుటకు బి.ఏ. ప్యాసు అయి ట్రెయినింగు పొంది ఉర్దూ భాషా తెలిసిన ఉపాధ్యాయుడు కావలెను. అభ్యర్థులు గోలకొండ పత్రికా మేనేజరువద్ద కలిసేది.

పత్రిక విలేఖకులకు క్రొత్త వైస్రాయిగారి వివరణ

లిన్లిత్‌గో గారి తర్వాత భారతదేశానికి వైస్రాయిగా నియుక్తులైన సర్ ఆర్చిబాల్డు వావెల్ గారు జూను ౨౦వ తేదీన లండను నగరంలో పత్రికల ప్రతినిధులను తాము వైస్రాయిగా నియుక్తులైన తర్వాత ఇండియాను గురించి మొదటి ప్రకటనచేసిరి. భారతదేశమునకు సివిలియనుగా ఇప్పటికంటె ఎక్కువ శ్రేష్ఠమైన సేవచేయుటకై తాను మిలిటరీ డ్రెస్సును వదలిపెట్టి సివిల్ డ్రెస్సును ధరించుచుంటిననిరి. భారతదేశపు ఆశయములయెడ తనకు సంపూర్ణ సానుభూతి యున్నదనుచు వారు తనను నియమించుటయనని తప్పకుండ భారతదేశములో సైనిక పరిపాలనను స్థాపించుటయేయనను అర్థము కాదనిరి. భారతదేశముయొక్క ఆశయములను సంతృప్తి పరచుటయునది యుద్ధప్రయత్నాలలోను భారతదేశానికి జపానునుండి భయమును తొలగించుటలోను భారతదేశము చేయుసహకారమునుబట్టి యుండుననిరి. ఇందువల్ల ఇతరులగా రాజకీయసమస్యయొక్కయు పరిష్కారము చేయబడెననని అర్థముమాత్రము కాదనిరి తన ప్రభుత్వము సామ్రాజ్యముని ప్రభుత్వము ఇదివరలో చేసియుండినట్టి వాగ్దానములను తాముమారు చేయదనిరి.

జూను ౨౦వ తేదీన ఉదయం నాగపురం పూనాలో రైల్వేపనివారుల సభయొకటి జరిగెను. ఆసభలో రైల్వే యూనియనుయొక్క ప్రధానకార్యదర్శియగు యస్. రామచంద్ర రావుగారు పనివారలను [illegible] పక్షముగలిగియుండవలెనని ప్రబోధించిరి. పూనా పనివారలకుండే కష్టములనుగురించి చెప్పుచు ఆగరుబాలపైనుండే పనివారలకందరికిని కావలసిన అన్నివసతులను సరఫరాచేయుటకొరకు రైల్వేఅధికారులకు ఒకవిజ్ఞప్తి చేయబడెననిరి. పూనా రైలుబాగుచేయుట [illegible] కష్టములనుగురించియు [illegible] నివాససౌకర్యములనుగురించియు విచారించి రైల్వేఅధికారులకు తెలియజేయవలెనని రావుగారు చెప్పెను.

* *

హైదరాబాదు [illegible] విద్యార్థి వసతిగృహములందు జూను ౨౦వ తేదీన సాయంకాలము ౬ యూసుఫ్ అహమ్మదుఖానుగారి అధ్యక్షతన హైదరాబాదు విద్యార్థి సంఘసమావేశము జరిగెను. ఉస్మానియా విద్యాపీఠపరీక్షలఫలితముల ఆలోచనగకరమును తెలియన్నవనియు, సంవత్సరానికి రెండుపర్యాయములు పరీక్షలనుజరుపవలెననియు మరికొందరు విద్యార్థులను [illegible] చేయించవలసినదనియు ఒకతీర్మానము ఆమోదించబడెను. పరీక్షలలో ఏవిషయానికి అసమయమును వేర్వేరుగ లెక్కించక విషయములనువర్గములుగ విభజించవలెనని శ్యామసుందర్ అను విద్యార్థి ప్రతిపాదించిన [illegible] తీర్మానము కూడ ఆమోదించబడెను.

*

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ బ॥ ౧౧ సోమవారము

మన క్రొత్త వైస్రాయి గారు.

లిన్లిత్ గోగారి తరువాత భారత దేశపు క్రొత్త వైస్రాయిగ ఫీల్డు మార్షల్ సర్ ఆర్చిబాల్డు వావెల్ గారిని నియోగించుట, అసాధారణ పద్ధతిగ కనిపించగలదు. సర్ ఆర్చిబాల్డు వావెల్ గారు ఇంతవరకు సైనికాధికారిగ మాత్రమే పనిచేసినట్లు తెలిసియున్నది. ఇంతవరకు వారు ఎక్కడగాని సివిల్ అధికారములయందు పనిచేసినట్టు తెలియదు. సివిల్ అధికారమునందు కేవలము మిలిటరీవారిని నియోగించు సంప్రదాయము లేనిచోట మొట్టమొదటిసారి మిలిటరీవారి నియామకము అసాధారణముగనే ఉండగలదు.

వావెల్ గారిని వైస్రాయిగ నియోగించుటను గురించి వెలువడిన పత్రికాభిప్రాయములును, ప్రజాభిప్రాయములును నానాప్రకారములుగ నున్నవి. బ్రిటిషు అభిప్రాయములును, అమెరికను అభిప్రాయములును ఈ ఏర్పాటును ప్రశంసించుచున్నవి. ఎంతటి చికాకు కలిగించు పరిస్థితులలోను చిత్తచాంచల్యమును పొందకుండుట, సైనిక విషయములయందు వారు కనపరచిన నూతన రచనాశక్తిగల బుద్ధి మొదలైన సుగుణములు వావెల్ గారికి అర్హత నిచ్చుచున్నవని ఆ ప్రశంసలలో తెలుపబడినది. భారత దేశములో మాత్రము ఈ ఏర్పాటు మొత్తము మీద పత్రికలచేగాని, లేక ప్రజాముఖ్యులచేగాని మెచ్చబడలేదు. సివిల్ పరిపాలనానుభవములేని సైనికాధికారిని వైస్రాయిగ నియోగించినారనియు, అందువల్ల భారత దేశమును మిలిటరీపరిపాలనకు అప్పగించినట్లైనదనియు, భారత దేశపు మనస్సును ఆందోళన పెట్టుచున్న రాజకీయ సమస్యలను పరిష్కరించుటకై వావెల్ గారు శ్రద్ధవహించబోరనియు, వారు కేవలము మిలిటరీ విషయములయందే శ్రద్ధవహించుచు రాజకీయవిషయముల జోలికి పోకుందురనియు భారత దేశములో అభిప్రాయములు వెలువడినవి?

ఈవివిధాభిప్రాయ ప్రకటనల తర్వాత వావెల్ గారు లండనులో పత్రికల ప్రతినిధులకు తాము వైస్రాయిగనియుక్తులైన తర్వాత భారత దేశమునుగురించి చేసిన ప్రకటనలో వైస్రాయిగా తాము చేయదలచిన దానిని సూచించిరి. రాజకీయముల విషయములలో తాను ఏమి చేయదలచినది చెప్పక, ఏమి చేయకో దానిని తెలిపిరి. బ్రిటిషు ప్రభుత్వము వారు ఇదివరలో చేసిన వాగ్దానములను దుర్బలపరచవలెననిగాని, లేక మిలిటరీ పాలనవంటి దానిని చేయనిగాని జరుపవలెననిగాని తన మనస్సులో లేదనిరి. భారత దేశముయొక్క రాజకీయాభివృద్ధి కాంక్షయెడ తమకు సానుభూతి ఉన్నదనిరి. అయితే జపానువారివల్ల భయము భారత దేశానికి తొలగించిగాని భారత దేశముయొక్క ఆశయము సిద్ధించదనిరి. అందువల్ల భారత దేశము సంయుక్తజాతులకు ప్రాగ్భూమియందు ఆయువుపట్టు అయిన సరఫరాల మూలస్థానమనిరి.

ఈమాటలయొక్క తాత్పర్యమేమనగా, వావెల్ గారు రాజకీయ విషయములయందు క్రొత్తగా ఏమియు సాధించుటకు ప్రత్యేకమైన కృషిచేయరు. గాని, ఇంతవరకు బ్రిటిషుప్రభుత్వము వారు వాగ్దానము చేసినదికూడ సాగకుండ పోవునట్టి ప్రతిబంధములను మాత్రము కలిగించు ఉద్దేశ్యము వారికి లేదు. అయితే భారత దేశములో సంయుక్తజాతుల యుద్ధప్రయత్నముల విజయమును ప్రధానముగ నెంచుటవలన ఆవిజయమునకు ప్రతిబంధకములనితోచు వాటిని వారు ప్రతిఘటించక తప్పదు. అనగా వావెల్ గారి పరిపాలనయందు సైనిక లక్షణమునకు ప్రాధాన్యముండగలదన్నమాట.

వావెల్ గారు ఈమాటల తర్వాత చెప్పిన ఇంకొకమాటకూడ ఈభావమునే బలపరచుచున్నది. భారత దేశ రాజకీయాభివృద్ధికి ఇంతవరకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చుచు, అర్థిక సాంఘికాభివృద్ధులకై ఎంతజరిగినదియు అనేకులు గ్రహించుటలేదని వావెల్ గారు విచారము దెలిపి, ఆరెండు విషయములు భారతీయుల కేవరు దగినవైనను అవిషయములయెడ తన ఆదరణవల్ల ఎక్కువ అభివృద్ధికలుగ వచ్చునని సూచించిరి. అనగా! వావెల్ గారి అభిప్రాయములో మిలిటరీ విషయముల తర్వాత వారు ఎక్కువ ఆదరణ చూపదగినట్లు కనిపించిన విషయములు ఆర్థిక సాంఘిక విషయములైనవిగాని రాజకీయ విషయములు మాత్రము కాదు. సాంఘికాభివృద్ధి విషయములో వారిసానుభూతిచే క్రొత్తఅభివృద్ధిని సాధించగలిగియుండ, రాజకీయాభివృద్ధివిషయములో వారి ఆదరణచే ఇదివరలో బ్రిటిషు ప్రభుత్వమువారు చేసినవాగ్దానములకు, యుద్ధప్రయత్న విజయాటంకము కానంతమట్టుకు క్రొత్తప్రతిబంధకములు కల్పించబడకుండుట మాత్రమే జరుగగలదని ఫలితార్థమైనది.

వావెల్ గారి ప్రకటన తర్వాత భారత దేశములోని వారలు రాజకీయ విషయపరిజ్ఞానము కలవారని ఎట్టినిదర్శనముగాని లేమకు కనిపించని ఒకమిలిటరీ అధికారి వైస్రాయిగ వచ్చినారని వెలిబుచ్చిన భయము నిరాధారమగును. రాజకీయ విషయ పరిజ్ఞానముప్పట్లు నిదర్శనములు కనిపించని ఇంకొక వైస్రాయిగారు వచ్చినను, ఇప్పటి పరిస్థితులలో యుద్ధప్రయత్న విజయానికే ప్రథమ ప్రాధాన్యము నీయకతప్పదు. ఎందుకనగా అది బ్రిటిషుప్రభుత్వమువారి విధానము. ఏ వైస్రాయిగారైనను దీనిప్రకారము నడచుకోనవలసినదె. లిన్లిత్గో గారి పరిపాలనలో మొదట కాంగ్రెసు మంత్రివర్గములుండిన రోజులకును ఇప్పటి ఆర్డినెన్సులరోజులకును భేదములేదా! యుద్ధవిజయము ప్రథమ ప్రధానలక్ష్యమై యుండునంతవరకు వైస్రాయిగా వారు కాక వేరు వచ్చినారను భేదబుద్ధికే అవకాశములేదు.

మరియు వావెల్ గారు సుంది రాజకీయ చాతుర్యము కలవారని కాంగ్రెసు అధ్యక్షులుగను మౌలానా ఆజాదుగారు క్రిప్సుగారితో చర్చల సందర్భములో వావెల్ గారితో సంభాషించిన తర్వాత చెప్పియున్నారు. రాజకీయ చాతుర్యము ఏమున్నను లేనివారిని బ్రిటిషు ప్రభుత్వమువారు ఇప్పుడు మనదేశమువంటి దేశానికి వైస్రాయిగ పంపించునట్టివారుకారు. వావెల్ గారు రెండేండ్లు వైస్రాయిగారి కార్యసమితిలో సభ్యులైయుండుటవల్ల వారికి ఈ దేశముయొక్క రాజకీయములు కూడ అవగతములైయున్నవి. బర్మా పతనానంతరము ఈవావెల్ గారు పత్రికలవిలేఖరులతో ముచ్చటించుచు బర్మాలో ప్రభుత్వముయెడ గట్టి అభిమానముగల వారిసంఖ్య చాలకొద్దిమై, ఏమియుకాబట్టని వైఖరిగలవారలసంఖ్య ఎక్కువగానుండుట అపజయమునకు ఒక హేతువయ్యెనని చెప్పియున్నారు. కాబట్టి భారత దేశములో పేదికాలమున భారతీయులందరికిని ప్రభుత్వమువారి యుద్ధప్రయత్నములయెడ గట్టి ఉపయుక్తమైన అభిమానము గల్గించునట్లు చేయుటకు అవసరమైన రాజకీయ చాతుర్యమును, మార్పులను అవకాశము వావెల్ గారికిప్పుడు చిక్కినది. దానికి ప్రత్యక్షప్రమాణమును వారిపాలనలో చూడవలసియున్నది. ఇప్పుడు సూచించదలచిన దేమనగా, ఉదారభావము తెలిపిన వావెల్ గారు ఆదరణముగ ప్రజల స్వాతంత్ర్యములకు సంకెలము కలిగించుటకు భయపడవలసిన పనిలేదు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

సుల్తాను బజారు, హైదరాబాదు [దక్కను]

కాళిదాస జయంతి

(ఆషాఢస్య ప్రథమదివసే)

సుభాను సం॥ర ఆషాఢ శు॥ ౧ శని, శు॥ ౨ ఆదివారములలో సాయంకాలము ౬½ గంటలకు నిలయభవనమున జరుగును. శ్రీ చిదిరేమఠము వీరభద్రశర్మగారు మొదటిదినమునను, శ్రీమాన్ ప్రి. భ. వేదాంతాచార్యులుగారు, (న్యా. శిరోమణి) రెండవదినమునను, అధ్యక్షతవహింతురు. "మేఘదూతకవి సుందరసృష్టి" కాళిదాసునికథన నిర్మాణశిల్పములు కావ్యేషునాటకం రమ్యంతత్ర పవనే, సంస్కృతాంధ్రములబాంధవ్యము అనువిషయములపై సమర్థులను పండితులుపన్యసింతురు. కొన్ని దృశ్యములనుగూడ అభినయించు ఏర్పాట్లు జరుగుచున్నవి.

సోదరసోదరీమణులు తప్పక సకాలమునకు దయచేయ ప్రార్థన.

విధేయుడు,

బి. వేం. శేషయ్య,

గౌ. కార్యదర్శి.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు మున్సుబ్దారులకును, వజీఫాదారులకును ఆహారపదార్థముల ధరలు ఎక్కువైనందువల్ల యిచ్చేఅలవెన్సును ఇచ్చుటకు తీర్మానించినారు. ఈజూనునెలనుండి ఈ ప్రకాశిక అమలులోనికి రాగలదు.

...

హైదరాబాదు హిందీ ప్రచార సంఘముయొక్క కార్యనిర్వాహకవారు ఆగష్టునెలలో తులసీదాసు జయంతిని, రాబోవు నవరిలో విక్రమాదిత్య మహారాజుగారి ౨౦౦౦సంవత్సరముల స్మరణోత్సవమును జరుపగలరు.

...

హైదరాబాదుసంస్థానపు మార్వాడీ మహాసభయొక్క ఈసారిసమావేశమును సాధ్యమైనంతత్వరలోజరుపుటకు ప్రయత్నములుజరుగుచున్నవి. ఆ సమావేశమునందు అవసరములైనవిషయములన్నిటినిగురించి చర్చింతురు.

...

హైదరాబాదు నగరమునందు చిక్కడపల్లిలో ఖురానును స్త్రీలకునేర్పుటకు ఏర్పాటుచేసిన బికపాఠశాలకు బేగంసాహెబు తారిగారు ప్రారంభోత్సవము జరిపిరి.

...

సికింద్రాబాదులో అనేక ఉన్నత పాఠశాలలలో విద్యార్థులు తరగతులలో పనులకై కాగితము కరువైనందువల్ల పలకలనే ఉపయోగించవలసినదని విద్యాధికారులు ఆజ్ఞనుచేసినారు.

...

నైజాం రైల్వే యూనియనుయొక్క కార్యనిర్వాహకులయందు తమకువిశ్వాసము లేదని ౧౨ మంది యూనియను తాలూకు మసల్మానుసభ్యులు తెలిపినదానినిగురించి, ఆలోచించుటకై నైజాం రైల్వే ఉద్యోగుల యూనియనుయొక్క కేంద్రసమితిసమావేశము బొంబాయిగావేశ సాయంకాలము జరిగినది. కాని ఆఅవిశ్వాసప్రకటనను బలపరచు సభ్యుడెవడును ఆసమయమునకు రానందువల్ల, సభవారు ఆ ఆరోపణలనుచేసినవారలు వాటినిరుజువుచేయుటకై సభానమ్ముఖమున ఒక వారమురోజుల గడువొసగబడినది.

...

దశమాంధ్రమహాసభ

(హైదరాబాదు రెడ్డివసతిగృహము)

హైదరాబాదు నగరమునందు దశమాంధ్రమహాసభ జరిగిన సందర్భమున- పోగొట్టుకొనిన వస్తువులు ఆగుపడుటలేదు. యెవరికైన దొరికినను, వారుచూచినను పత్రికమూలకముగా తెల్పవలెనని ప్రార్థన.

౧ జంఖాన ౫×౫ గజములు నీలిరంగు ఎర్రఅంచుగలది. రెడ్డివసతిగృహము వారిది, (ఈజంఖాన జైనువర్మశాలలో వరంగలు ప్రతినిధులకొరకై యివ్వబడియుండెను.)

౨ కేపు నారు అనుగులది.

౩ మాడిపాటి, రామచంద్రరావుగారి కాగితముల ఫయిల్.

దశమాంధ్రమహాసభ ఆహ్వాన సంఘ కార్యదర్శి.

మదరాసునుండి సస్యపుపార్సిల్లు ఆలస్యముగా చేరుచుండుటవల్ల సికింద్రాబాదులో సస్యమువేసేవారలు, ఆసస్యపుపార్సిల్లు శీఘ్రముగావచ్చునట్లు చేయవలసినదని ఆహారపదార్థములసరఫరా డైరెక్టరువద్దకు రాయబారమును పంపించదలచుచున్నారట.

...

హైదరాబాదు మోటారుకారులు మైసూరు నపోయినప్పుడు వాటినెంబరులను ఇంగ్లీషులో ఉంచవలెనని మైసూరు ప్రభుత్వమువారు కోరినందువల్ల హైదరాబాదు ప్రభుత్వమువారు దానికొప్పుకొని అట్లు చేయవలెనని తెలుపుచున్నారు.

జూనునెల౧౯తేది సాయంకాలము హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను సమావేశము జరిగెను. అబ్దుల్ రహీమాను, సయ్యద్ మహమ్మదుఅహమదు గారలు ఇప్పుడుప్రకటితమైన కార్పొరేషను ఎన్నికలఓటర్లలిస్టు ప్రాతదినియు, క్రొత్తలిస్టును తయారుచేయవలెననియు, ఎన్నికలను ఆగాష్టు నెలలో జరుపవలెననియు సూచించిరి. జి. యం. ఖాన్, మాసనియమన్నగువారలు ఉపదిశ్యలిలేరించిరి. తుదకుఆసూచన ౪౧కుమేంబర్లలో ఓడిపోయెను. ఆఖరుకు ప్రభుత్వమువారి ఆజ్ఞలప్రకారము ఎన్నికలను జరుపవలెననియు, ఇంతవరకు ప్రకటించిన ఓటర్లలిస్టునే ఒప్పుకొనవలెననియు తీర్మానించబడినది.

...

జూను౨౦తేదిన హైదరాబాదుసంస్థాన మహారాష్ట్రమహాసభయొక్క హైదరాబాదు నగరపు కమిటీకి శ్రీహరిరావు దేశపాండేగారు అధ్యక్షులుగను, పండితరావుస్వామిగారు ఉపాధ్యక్షులుగను, సయ్యమహాబీర్ జ్ఞానీ, రతిలాల్ త్రివాడీగారలు కార్యదర్శులుగను, రంగారావుగారు కోశాధికారిగను ఎన్నుకొనబడిరి.

ఔరంగాబాదులో ప్రజలకు ఆహారపదార్థాల సరఫరాపరిస్థితి కఠినమైనందువల్ల దానినిగురించి మహారాష్ట్రమహాసభయొక్క ఆహారసమితియూను గంటలు ఆలోచించి ఇతర సంస్థల ప్రతినిధులతో కలిసి ఆలోచించినతర్వాత మరల ఆ విషయము నాలోచించుటకు తీర్మానించిరి.

...

రాబోవుసంవత్సరానికి హైదరాబాదు కార్మేకులసంఘముయొక్క అధ్యక్షులుగ రాజాబహదర్ గౌడుగారు ఎన్నుకొనబడినారు.

...

ఖమ్మం తాలూకా ఆంధ్రమహాసభ

కార్యకారిణీ సమావేశము.

ఖమ్మంమెట్టు, జూను, ౧౯

౧౫—౬—౪౩వ ఖమ్మంతాలూకా ఆంధ్ర మహాసభ కార్యకారిణీసభవారు అధ్యక్షులుగు శ్రీయుత కొలపాక వెంకటకిశనరావుగారు లేనందున ఉపాధ్యక్షులగు శ్రీయుత పొరుపల్లి రామయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఈక్రింది తీర్మానములను చేసిరి. సమావేశమునకు ౯ మంది సభ్యులు హాజరైరి.

తీర్మానములు.

దినదినమునకు ఆహారసమస్య చాలా ప్రాముఖ్యత వహించుచున్నది. దీనిని పరిష్కరించవలయునన్న అధిక ఆహారఉత్పత్తి అవసరము. ఆహారము ఎక్కువగా యుత్పత్తి కావలయునన్న రైతులను ప్రోత్సహించుట అవసరము. కావున రైతులకున్న యీక్రింది ఇబ్బందులను తొలగించుట అవసరము.

[అ] రైతులకు ముఖ్యముగా వ్యవసాయము కొఱకు కావలసిన యినుము మునుపు గకి పది వంతుల పెరిగినది, అందువలన కొనుగోలు తక్కువయయి వ్యవసాయము సాగుకు తీవ్రరైతులకు అమ్మించవలెను.

[ఆ] అధిక ఆహార ఉత్పత్తికి ముఖ్యముగా కావలసిన వేరుశనగపిండి మరియు ఆముదపుపిండి కనీసపు ధరనిర్ణయించవలెను.

౨. ఖమ్మంమెట్టు చౌకడిపోలో పూర్వము బియ్యము రూపాయికి ఎనిమిది శేర్ల చొప్పున అమ్మబడుచుండెను. దానిని అకస్మాత్తుగా ఆరు శేర్లు చేయబడినవి. దీనివలన బీదలకు చాలా యిబ్బందికలుగుచున్నది. కనుక పూర్వమువలె ఎనిమిదిశేర్ల చొప్పుననే అమ్మించవలసినది. అధికారులను యీకమిటీవారు కోరుచున్నారు.

౩. ఖమ్మంతాలూకా కమిటీఎన్నికల స్థలం మార్పు సందర్భములో వల్లభిపట్టి జిల్లాసంఘము మరియు స్థాయిసంఘమువారు వ్రాసిన ఉత్తర ప్రత్యుత్తరములను చదివి చర్చించడమైనది. తాలూకా మొత్తంలో ౧౧౫౧ మంది ప్రాథమిక సభ్యులు కలరు. యింతఅధిక సంఖ్యాకులగు ప్రాథమిక సభ్యులు రాయన్నపేట పట్టిలోయున్నందున ఎన్నికల కేంద్రమును జానకీపురంగా నిర్ణయించడమైనది ఇందువిషయమై ప్రాంతీయ సభ్యులకుగూడా ఎన్నికల కేంద్రమును మార్చమని కోరలేదు. కాని నూతనముగా స్థాపించబడిన వల్లభి పట్టీకమిటీ మరియు నాగులంచ పట్టీ కమిటీలవారు మాత్రమే ఆక్షేపించినారు. ఈకమిటీ స్థాపించబడినట్లు తెలిసినవెంటనే యీప్రాంతములలోగూడ ప్రాథమిక సభ్యులు లేనందున పట్టీల ప్రాథమిక సభ్యుల పట్టికలను పంపించవలసినదిగా కోరియుంటిమి. కాని వారు యీదినమువరకు ప్రాథమిక సభ్యుల పట్టికనుపంపలేదు. తాలూకా కమిటీ ప్రాథమిక సభ్యుల పట్టికలో వల్లభిపట్టీ గ్రామాదుల ప్రాథమిక సభ్యులు ముగ్గురు వనాగులంచ పట్టీగ్రామములో ఒక్కరుమాత్రమే గలరు. జిల్లా ఉపనియమావళి ప్రకారము వల్లభి నాగులంచపట్టీకమిటీలు. రెండు రెండువందలమంది ప్రాథమిక సభ్యులను కలిగియున్నట్టుల తెలుపబడినందున ఈవిషయమై ప్రస్తుతము యీకమిటీవారికి ఆక్షేపించు అధికారములేదు. మిగత ౧౧౫౧ మంది సభ్యులలో ఎవరునూ ఆక్షేపణ తెలుపలేదు. కావున ప్రస్తుతము స్థలముమార్పు అవసరము కనిపించుటలేదు. నాగులంచను కేంద్రముగా ఏర్పరుచుటకు ఒక్క ప్రాథమిక సభ్యుడు మాత్రమే కలడు. ఆపరిసర గ్రామాలలో సభ్యత్వమేలేదు. కావున అధిక సంఖ్యాకులగు ప్రాథమిక సభ్యులు జానకీపురమునకు రెండు మైళ్ళలోపుననే యున్నందున జానకీపురమునందే ది౫—౭—౧౯౪౩ (౫౨—౯—౫౨) ఉదయం ౧౧ గంటలకు ఎన్నికలు జరుపుటకు ఈ కమిటీవారు ఏకగ్రీవముగా ఆమోదించుచున్నారు

నోటు:—ఈతీర్మానమును నేడు మధిరలో జరుగనున్న వరంగల్ జిల్లాకమిటీ కార్యవర్గంవారికి [illegible] వరంగల్ జిల్లాకమిటీ సభ్యులగు శ్రీ ముల్లే చామ వెంకట కోటయ్యగారిని కోరడమైనది.

౪. ఈసంవత్సరము పాలేరు ప్రాజక్టు క్రింది కొన్ని భూములకు మధుకాల్వె చివరకు మరియు కొన్ని గ్రామముల పుష్పకాల్వలో నీరువదలినారు. ప్రధమముగ నారుకు నీరువదలక యిదుల ములో నీరువదలినందున చాలాభాగము భూములకు నారులభించక సేద్యముచేయనందున అకారణముగా పరావా యుండినారని గనుక [illegible] లకు [illegible] న్యాయము కలుగగలదని యీకమిటీవారు కోరుచున్నారు.

౫. ఈవరకు స్థాపించబడినట్లు తెలుపబడిన ౧ వల్లభిపట్టీకమిటీ, ౨ నాగులంచ పట్టీకమిటీ ౩ నేలకొండపల్లి గ్రామకమిటీ ౪ [illegible] గ్రామకమిటీ, ౫ నాచారమునపురం గ్రామకమిటీ, ౬ [illegible]పల్లి గ్రామకమిటీ, ౭ చిరునోముల గ్రామకమిటీ, స్థాపించబడినట్లు తెలుపబడినవి. నియమావళి ప్రకారము తాలూకా ప్రాథమిక సభ్యుల లిస్టులో సభ్యత్వము లేనందున స్థాపించబడిన ౧, ౨ కమిటీల సభ్యుల పట్టికలను పంపవలయునని [illegible]. కాని నేటివరకు పంపబడినందున వీరికి వ్రాసి తెలుసుకొనవలసినదిగా కోరడమైనది. ౬, ౭ నెంబరు కమిటీలు నియమావళిప్రకారము ఉండవలసిన సభ్యులపట్టికలను తెప్పించవలసినదిగా కోరడమైనది. ౩, ౪, ౫ కమిటీలు నియమావళి ప్రకారము సభ్యత్వము కలిగియున్నందున ఆమోదించడమైనది.

చిర్రావూరి లక్ష్మీనరసయ్య,
తా. కార్యదర్శి.

గుడిలో దొంగతనం

(ఒకవిలేఖరి) తారాసాగరం,

౯ ౧౩ అమర్దాదు.

ఈగ్రామం మహారాజ బహద్దరుగారి జాగీరులోనిది. ఇక్కడ [illegible] ప్రకారం గుడిపూజారి సాయంత్రం పూజచేసి యెవతల దరువాజాకు తాళంవేసి యింటికి వెళ్ళి పోయెను. తెల్లవారివచ్చి తాళంతీసి లోపలికి పొమ్మైవరకు అమ్మవారిమెడలోనుండే ఖుస్రు, నకు ముతాకు. వ పైనక ప్టెటీర, పూజచేసే దొంగతపుకు అగుపడలేదు. రాత్రిపూట మర్యాలుగ్నలు దొనకో యొనుక గోడమీదినుంచి దిగి తీసుకపోయిరో తెలువదు. ఇంతమట్టుకు పోలీసు పంచునామా లేదు, విచారణమేలేదు. గుడిపూజారి పోలీసువద్దే దాయకు చెప్పినారు.

మానుకోట తాలూకా ప్రథమాంధ్ర మహాసభ

ఈతాలూకాయందు తాలూకామహాసభ జరుప నిశ్చయించి ఆహ్వానసంఘము ఏర్పాటు అయిన వెంటనే కార్యకర్తలు అవిచారముగా మహాసభకు కావలసినడబ్బు పోగుచేయుచు వెంటనే మంటప నిర్మాణములు తయారుచేయించి మహాసభను దిగ్విజయముగా జరిపించిన కార్యకర్తలలో శ్రీయుత అప్పె వెంకటరాజయ్యగారు, డాక్టరు వి. గోపాలరావుగారు వెన్న వెంకట్రామిరెడ్డి వగయిరాలకు వందనములు. యీమహాసభకు అయిన ఖర్చు మొత్తం రూ॥౫౭౨-౨ లో సభను దిగ్విజయముగా చేయగలిగితిమి. ఆహ్వానసంఘమునకు విరాళపూర్వకముగా వచ్చిన రూపాయీలు ౫౬౬-౯ మరల తతిమ్మరు. ౩ ఎక్కువఖర్చు చేయడమైనది.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు.

ని: రా: ఆంధ్ర మహాసభ వార్తలు

ఖమ్మంతాలూకా ఎన్నికలు

ది౫.౭.౪౩ తేదీన జానకీపురమునందు రాయన్నపేట పట్టీకమిటీఅధ్యక్షులగు శ్రీయుత పాటి బండ్లారమతిరావుగారి గృహమున తాలూకా ప్రాథమిక సభ్యుల సమావేశము నూతనతాలూకా కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొనుటకు జరుగును. గౌనసభ్యులందరు సకాలమునకు విచ్చేయప్రార్థన.

౧ (సమావేశసమయము ఉదయము ౧౧ గంటలు)

౨ (జానకీపురము బోనకల్లు స్టేషనుకు ౩ మైలు పైరాహదుమార్గం)

చిర్రావూరి లక్ష్మీనరసయ్య,
కార్యదర్శి.

చిరునోముల గ్రామకమిటీస్థాపన

ది౧౫-౫-౪౨ తేది చిరునోముల గ్రామ ప్రాథమికసభ్యుల సమావేశముజరిపి ఈక్రిందిగ్రామకమిటీని స్థాపించబడినది:—

అధ్యక్షులు: ౧ శ్రీయుత శాఖమూరి సీతయ్యగారు, కార్యదర్శి దేవవేముల వేంకటేశ్వరరావుగారు, సభ్యులు ౧ శ్రీయుతులు [illegible]నారాయణ, ౨ కలపయ్య, ౩ బొడ్డేపూడి వెంకయ్య, ౪ లక్ష్మీనారాయణ, ౫ భావసాటి నారాయణగార్లు.

రావిళ్ళ జానకిరామయ్య,
[కార్యదర్శి, రాయన్నపేట పట్టీకమిటీ]

ని. రా. ఆంధ్ర మహాసభ పట్టీసంఘస్థాపన

[ఒవిలేఖరి] [illegible]

ఈరోజుయిక్కడ ప్రాథమికసభ్యుల సమావేశముజరిగి యీక్రింది కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనిరి:—

అధ్యక్షులు యమ్. వెంకటరావుగారు, కోశాధ్యక్షులు యమ్. కృష్ణమూర్తిగారు, కార్యదర్శి ఎ. రాములుగుప్తగారు, సభ్యులు: (౧)టి-యల్ గుప్త, [౨]యమ్. శ్రీరాములు [illegible] (౩)వి. అనంతరాములు, [౪] యమ్. రంగరావు, (౫) వి. సుదర్శనగుప్త, (౬)వి. రాములుగుప్తగార్లు.

అలంపూరు

గ్రామోద్ధరణ సంఘము

(స్వవి.)

మొన్న లంగనవాయిలో తాలూకా ప్రథానోపాధ్యాయులందరు సమావేశమై అగ్రామములో గ్రామోద్ధరణసంఘాన్ని స్థాపించి దాని ప్రారంభోపన్యాసము జరిపినారు. [illegible]గారు గ్రామపారిశుధ్యాన్నిగురించి ఇతరవస్తులతోబాటు చాముదు దీర్ఘోపన్యాసాన్ని చేసినారు.

పోలీసుజమేదారుగారు మొన్న లంగనవాయిలో శ్రీమంతులును ఉదారులునుఅగు బచ్చు నరసింహగుప్తగారింటి నౌకరును థానాలో కూర్చోబెట్టినారు. అందుపై శ్రీగుప్తగారు జమేదారుపైన ఇస్తిగాసా దాఖలుచేయవలెనని వచ్చినారుగాని మొహతీమ్ గారికి ఈసంగతితెలిసి అబంధితుని విడిపించినారు.

అలంపూరులో యువకులపార్టీ సనాతనమన్యుల పార్టీఅని బ్రాహ్మణులలో రెండు కక్షలున్నాయి. వారిశుభకార్యాలకు వీరురారు. వీరిశుభకార్యాలకు వారుపోరు. ఇట్లా రవాసనుండి జరుగుతున్నది. మొన్న యువకులపార్టీగారి యింట ఒకశుభకార్యము జరిగితే అందులో రెండుకక్షులవు చెందని ఒకబీద సీతబ్రాహ్మణుడు పోయి భుజించినాడట. అందుపై దేవాలయ సత్రాన్ని ఆశ్రయించుకొని బ్రతుకుతూవున్న ఆతల్లికొడుకులను గ్రామంలోనుండి వెళ్ళగొట్టవలెనని నానాహంగామా చేసినారు. సనాతనపార్టీగారు సహించలేక కొందరుయువకులు శ్రీ నర్సింహదిరుస్తేశ్వ, మున్సిఫుగారితో మొరబెట్టుకున్నారు. వారు అభయమొసగి ధర్మాధికారులపోస్టు పెద్దలనుపిలిపించి హెచ్చరించినారు. సఫలితంగా ఆ నిస్సహాయుల గు తల్లికొడుకులకు మళ్లీ సత్రంలో స్థానం దొరికింది.

ఖమ్మంమెట్టు

హైస్కూలులో చేరగోరు విద్యార్థుల చిక్కులు

పాఠశాలలు ౧వ అమర్దాదున తెరువబడినవి. ఒకటిరెండురోజులు పనిచేసి హెడ్మాస్టరు గారు తనసమాన్నివివాహానికి సెలవుపైవెళ్ళారు. [illegible] నతేదీన చార్జిపుచ్చుకున్నారు, వారి సెలవుదినములలో వారితరువాతి ఉపాధ్యాయులు అక్టింగు హెడ్మాస్టరుగా పనిచేశారు. యీ సెలవున్నందున దినములలో తహతాసిమూసాదవతకగతిలో ప్యాసు అయినవిద్యార్థులు తమసర్టిఫికేట్లు తెచ్చి అయినవ తరగతి (గవర్నమెంట)లో చేరారు. ప్రయివేటు చదివివచ్చిన విద్యార్థులు కొందరు పరీక్షించబడి యోగ్యతలనుబట్టి హెడ్మాస్టరుగారు నియమించిన తరగతులప్రకారము ఆయాతరగతులలో చేర్చుకొనబడిరి. హెడ్మాస్టరుగారు చార్జి పుచ్చుకొన్న తరువాత యీనూతనముగా పాఠశాలలో చేర్చుకొన్న విద్యార్థులకందరికే మరలతాను స్వయముగా పరీక్షలు ఏర్పాటుచేశారు. [illegible] విద్యార్థి [illegible] తెచ్చుకొన్నవారికి కూడా యీపరీక్షలు తప్పవట. అట్లాగు హెడ్మాస్టరుగారుచేసిన పరీక్షలఫలితములను వారు చెప్పకొన్న గాట్టిని నిరాకరించుటయును గవర్నమెంటు పాఠశాలలనుండి తెచ్చుకొన్నబదిలీసర్టిఫికేటుల కు విలువలేకుండా చేయుటయు, విద్యార్థులకిట్లు యిబ్బందులపెట్టుటయు చాలా విచారకరమైన విషయము. గతసంవత్సరము పరీక్షల తప్పిపోయినవిద్యార్థులను ఆతప్పినతరగతులలో చేర్చుకొనుటకుకూడా పరీక్షలుపెట్టుచున్నారు.

పాఠశాలలుతెరిచి ౧౫దినములకు పైగా అయినది. ఎక్కువ దినములలో కొందరు విద్యార్థులను నిర్బంధముగా బదిలీసర్టిఫికేటులిచ్చి వెళ్ళిపొమ్మనుచున్నారు. ఇందువల్ల విద్యార్థులకేగాక యితర పెద్దలకుకూడా కలవరముగ నున్నది.

విద్యాభిమాని.

వ్రాగోడు రైతుల మొఱ

నల్లగొండజిల్లా తాలూకాలోనివారు పేద రైతులు కొందరి పేలుపుబ్రతులుగల ఒకపత్రము మాకుచేరినవి. అది మధునవ నిజాంప్రభుత్వపు పనుదిలాన శాఖనాయబునాజుంగారికి పంపించుకొన్న మొఱయొక్కప్రతి. ఆవ్రాగోడుముట్టుపట్లకు వరులు గ్రాసము తోనాడుగుసుకొన్నవనియు, కనీసము ౫౦౦ పశువులకైనను [illegible] చేయవలసిన అవసరమున్నదనియు ఇందులమొఱ. [illegible] పై నల్గొండపశువులచో [illegible] పెట్టుకొనిరట. కాని శ్రీనాయబుగారి [illegible] లేక పమ్మిటుపు కీలు కావలెనట. [illegible] ప్రభుత్వమువారిలో సింహిపు చెప్పుకొనుటు న్యాయముపయోగమంలో సిటీనప్పటి [illegible] మొఱలోనున్నది. ఈ మొఱయొక్క ప్రతినల్గొండ జిల్లా తాలూకాదారుగారికి పంపబడినది.

మానుకోట తాలూకా ఆయుర్వేద మహాసభ

నిజాంరాష్ట్రాయుర్వేద అభివృద్ధిసంఘము వరంగల్లుజిల్లాలో మానుకోటలో స్థాపించి నాలుగు సంవత్సరములు కావచ్చుచున్నది. సంఘము ముఖ్యోద్దేశ్యము తాలూకాలోఉండు వైద్యులలో పరస్పరసహాయ సమ్మేళనము కలిగించుట, ఆయుర్వేదప్రాశస్త్యము ప్రజలలోవ్యాపింపచేయుట, వైద్యులలో [illegible]పములను సవరించుకొనుట, శాస్త్రసమ్మతమైన [illegible] నూతన పరిశోధనచేయుట మొదలగుకార్యక్రమములు [illegible]. ఇదివరలో యీసంఘమువారు అయిదారు కార్యవర్గసమావేశములుజరిపిరి. అఖిలసంస్కరణ తీర్మానములుచేయనయినది. ఇప్పుడు ఒక ఆయుర్వేద మహాసభచేయుటకు ఏర్పాటుచేయనైనది. మహాసభ [illegible] అనుగ్రామములో జరుగును. మహాసభకు అధ్యక్షులుగా ముదిగొండ శాస్త్రులింగముగారిని ఎన్నుకొననయినది, మహాసభకు ఆహ్వానసంఘాధ్యక్షులుగ సర్వసేవభట్ల రామనాథంగారుఉండుటకు అంగీకరించి జిల్లాలుసభ్యులు ముందుకొచ్చుటకు సార్ధనముచేసిరి. వారికిమాహృదయపూర్వక కృతజ్ఞత తెల్పుచున్నాము. మహాసభకు ప్రభుత్వమువారి అనుజ్ఞ తీసుకొనుటకు, మహాసభ తేదులను నిర్ణయించుటకు కార్యదర్శికిఅధికారము యివ్వనయినది. ప్రభుత్వమువారిఅనుజ్ఞ దొరికిన వెంటనే పత్రికాముఖమున ప్రకటించబడును. ముఖ్యముగా యీతాలూకాలోయుండు వైద్యులందరును మహాసభలో పాల్గొని తమతమఉద్దేశ్యములను ఆయుర్వేదవైద్యవృద్ధికరమగు సూచనలు చేయ కోరుచున్నాము. వైద్యులేకాక తాలూకా యందలి ప్రజలందరు మహాసభలో పాల్గొనవలెనని కోరుచున్నారు.

డాక్టర్ కె. వీరయ్య,
మానుకోటతాలూకా ఆయుర్వేద అభివృద్ధి సంఘము, మానుకోటతాలూకా కార్యదర్శి,

ఆర్య వైశ్య వితంతు వివాహము

దొండపల్లిగ్రామము (తా। ఆదిలాబాదు)వైశ్యబృందము ఆహ్వానముపై ఆర్యవైశ్యసంఘము తాలూకావైపునుండి, శ్రీయుత, బాలకిష్టయ్యగార్ల శ్రేష్ఠిగారి ఆధ్వర్యమున వితంతూద్వాహప్రచారము చేసెను, మరికొందరును అభిప్రాయమును పాటించు స్థానిక ప్రముఖ వకీలుగు శ్రీయుతకోమలరాజన్నగారి సహకారముతోను ఆర్యవైశ్యసభ కావించబడినది. పునర్వివాహచర్చలు జరుపబడినవి అనంతరము వితంతువివాహమును నిండుసభలో ఏకగ్రీవముగా తీర్మానము చేయబడినది.

ఆదేరోజు శ్రేష్ఠుభుగారి యుక్తవారము గల్లపల్లి గ్రామములో శ్రీ [illegible] దేవాలయమునందు బ్రహ్మశ్రీ కృష్ణయ్యశాస్త్రి స్వామి ప్రరోహితులగారిద్వారా పునర్వివాహము జరుపబడినది. వరుడు శ్రీయుత పాలకుర్తి శివలింగయ్య శ్రేష్ఠిగారి జ్యేష్ఠపుత్రుడు శ్రీయుత భూమయ్యగుప్తగారు, గ్రామము దొండపల్లి (తాలుకా [illegible]) బనుధు కీ। శే। అయిత లక్ష్మయ్యగారి కూతురు శ్రీమతి [illegible] గారును ఆరకెర్ని [illegible] తా। [illegible] ప్రముఖులు, ఉద్యోగులు, కవులు, పండితులు, ఉద్యోగులనుమారు నూరుమంది స్త్రీపురుషులు హాజరైరి. ఆర్యవైశ్యులలో తా। లక్సెట్టిపేటయందు ఇదియే ప్రథమ వితంతు వివాహము.

వధూవరులు శ్రేష్ఠమగుర బేగ్నవారి [illegible] కావించబడినది.

ఇట్టివివాహమునకు [illegible] దనేకవ్యయముచేసి పునర్వివాహమువారికి అన్నము పెట్టించిన వారికేమి యనులన్నియు [illegible] బడినది.

కానపము ఈప రాజగుప్త,
[illegible].

సూర్యాపేట

(ఒ-వి) ౨-౬-౪

అన్నదానము

యుద్ధముచేతపరీత మైనపక్షం ఏకుకు శాఖ, అన్నిపాటల కొరకు జనముకు వారమున్న యీసమయమున శ్రీయుత లింగేశ్వరస్వామి సమునిల్లు మేనేజింగు ప్రొప్రైటర్లు, భోనగిరి శేషయ్యగారు పైత్రమురుల మొదలుకొని ప్రతిదినము అయినవందలకు పైగా బీదజనులకు తమమిల్లులో కడుపార భుజింపచేయుచున్నారు. ఇదికు సుమారు నాలుగువందలకుపైగా పరిజనములున్నారు. ఇట్టిపుణ్యకార్యముసాగించుచున్న భోనగిరి శేషయ్యగారు ప్రజలందరికి మార్గదర్శులైనారు.

కాలమానము

ఇప్పటిప్పుడే తొలకరి వర్షములు ప్రారంభమైనవి. కోస్తాలలో వరలుపదనని వినుకురేగాని మా గ్రామంలో తినుబండారములనుగాని బట్టలనుగాని దరలు తగ్గలేదు.

మున్నూరుకాపు నవయువక మండలి.

౨౧-౬-౧౯౪౩ నాటి గోలకొండ పత్రికలో మున్నూరు కాపు నవయువక మండలి కార్యనిర్వాహక సభ సంవత్సరమునుండి సమావేశము అయినట్లు తెలియుటలేదు అని ప్రకటించబడినవార్త చదివి నేను ఒకముఖ్యకార్యనిర్వాహక సభ సభ్యుని కోరిచారించి తెలిసినవిషయము [illegible] కార్యనిర్వాహకసభ సమావేశము జరుపబడలేదు అని తెలిసినది. విద్యార్థికి ప్రోత్సహించి బీదవిద్యార్థులకు చేయవలసిన సహాయము సక్రమముగా జరుగుచున్నట్లు తోచుటలేదు. ఒకరిద్దరు అధికారవర్గమువారు తమ ఇష్టమువచ్చినట్లు సంస్థను ఇతరుల నడుపుట యది సరికాదు గాన నేను కార్యనిర్వాహక సభ్యులతో మనవిచేయుటయేమనగా నియమము ప్రకారము సభ సమావేశపరచి, క్రొత్త ఎన్నికలు జరిపి గతవిద్యార్థిని జారీచేసి బీదవిద్యార్థులకు సహాయము చేయగోరుచున్నాను.

భ. సభ్యుడు.



స్త్రీల ఆరోగ్యము, సౌఖ్యము కొరకు ప్రపంచములోకెల్ల పేరెన్నికగన్న కానుక. హిజాల్ స్త్రీల ఆరోగ్యముకొరకు మంచిది. స్త్రీల బహిష్టు ఆగిపోవుట లేక బహిష్టులో క్రమములేని పక్షమున, నిద్రకు పోవునపుడు దీనిని నడుముపై మర్దనచేయవలెను. స్త్రీలదివ్యౌషధము [illegible] దీనివలన [illegible]. సునాయాసమైన చికిత్స [illegible] సమయములో [illegible] [illegible] నివారించునది మరియు [illegible]

[illegible] అబ్దుల్ రజాక్ అండ్ కం., హైదరాబాదు (దక్కన్)
[illegible] కమిషన్ల కొరకు [illegible] పోస్టుబాక్సు నెం. [illegible], హైదరాబాదునగరిలో [illegible].

నిజాం రాష్ట్రములో యుద్ధానంతరాభివృద్ధికి ప్రణాళిక

సంవత్సరమునకు రెండు లక్షల వ్యయము

యుద్ధానంతర పునర్నిర్మాణాభివృద్ధి సమస్య ను పర్యాలోచించుటకు అధికారానధికారసభ్యులుగల యొకనిర్మాణ సంఘమును స్థాపించుటకై శ్రీ నిజాం ప్రభువరేణ్యులు సంతోషపూర్వకము గా మంజూరిచేసిరి. జనశక్తి, శ్రమలు, వ్యవసాయము, అడవులు, ప్రయాణ సౌకర్యములు, ప్రజారోగ్యము, యంత్రవిద్య, ఆర్థికము, నాణెములు, బ్యాంకింగు, మారకము, వర్తకము మొదలగు విషయములు చర్చింపబడును, వీనిని తర్వాత విషయములను చర్చించుటకై అధికార అనధికార సభ్యులుగల పన్నెండు ఉపసంఘములు స్థాపింపబడును. ఏనిమిదిశాఖలుకలిగి ప్రభుత్వమువారికి సార్వకాలిక కార్యదర్శిత్వముక్రింద ఏకనూతన కార్యస్థానము స్థాపింపబడును. ప్రథమసంవత్సరమందు దీనికి 2 లక్షలు వ్యయమగునని అంచనా వేయబడెను.

యుద్ధానంతర పునర్నిర్మాణాభివృద్ధులు శ్రీ నిజాంప్రభుత్వమువారిదృష్టి నిప్పటికే యాకర్షించుట ప్రారంభించినవి. ఈరాష్ట్రము పారిశ్రామిక ముగ వెనుకబడియున్నను, మిక్కుటముగు ప్రకృతిసంపదను, కొన్నిరకములమంచి దార్ఢ్యములను కలిగియున్నది. యుద్ధమైనవెంటనే హైదరాబాదు రాష్ట్రము ఆర్థిక పునర్నిర్మాణాభివృద్ధి ప్రణాళికను ప్రారంభింపవలసియుండెను, ఇప్పటికిని యుద్ధ విరామమునకును మధ్యకాలములో, తనప్రణాళికను విచారణచేసి సిద్ధముచేసి యుంచుకొనవలెను. అందులకై ప్రభుత్వమువారు ఈక్రింది ప్రణాళికను సూచించుచున్నారు.

ఇప్పుడు యుద్ధమునకై వినియోగించుచున్న యంత్రోత్పత్తి జనశక్తులను, శాంతికాలావసరములకై పరివర్తన చేయుటయెట్లు యనువిచారణలో నొకవిషయముగనుండును. యంత్రశక్తిను నేపట్టి ఇప్పుడు యుద్ధమున పాల్గొనుచున్న హైదరాబాదు సైనికోద్యోగులకు, వృత్తులను కల్పించుట ఇతరవిషయములతోపాటు విచారణచేయబడును. యంత్రశక్తిముగలవారికిసూడ పనికల్పింపవలసియున్నది. యుద్ధకాలమున స్థాపింపబడిన శాస్త్ర పారిశ్రామిక బోర్డుశాలలనైనట్టియు, స్థిరమైనట్టియు పునాదులకై నిర్మాణింపవలసియున్నది.

వ్యవసాయము ముఖ్యవృత్తి.

ఫలసాయముయొక్క పరిమితిని, యోగ్యతను వ్యవసాయ దారుల జీవితమును అభివృద్ధిపరచుట కై మీక్రిందివిధముగా పరీక్షింపబడును:—

౧. నీటిపారుదలయొక్కయు, నీటినుండి విద్యుచ్ఛక్త్యుత్పత్తియొక్కయు అభివృద్ధి.

౨. ప్రయాణ సౌకర్యముల అభివృద్ధి.

౩. వ్యవసాయమునకు సంబంధించిన శాస్త్ర పరిశోధన.

౪. పరిశోధనపు మార్గముల అభివృద్ధి.

౫. వ్యవసాయ పాఠశాలలు, కళాశాలల స్థాపనము.

౬. గృహ, గ్రామపరిశ్రమలను గ్రామాంతముల దోమను మరిపకార్యములను సమన్వయించుట వీటి అభివృద్ధి.

౭. అడవులయొక్కయు, అందుత్పత్తియగు పదార్థములయొక్కయు అభివృద్ధిరూర్పిన నూతనపద్ధతి.

౮. పశులయభివృద్ధియు, వైద్యసహాయ సౌకర్యములు మొదలగువాని యభివృద్ధి.

౯. పలకవిధానము.

౧౦. సన్నజాతులయొక్కయు అభివృద్ధికై ప్రత్యేకయేర్పాట్లు.

అధికార అనధికార సభ్యులుగల సంఘము

హిజ్ ఎక్సెలెన్సి ప్రధానమంత్రిగారి యధ్యక్షత క్రింద యుద్ధానంతర కార్యనిర్మాణక సంఘము నొకదానిని స్థాపించవలెనని సూచింపబడెను. క్రింద చెప్పబడిన పన్నెండు సంఘముల యధ్యక్షులందరు సభ్యులుగానుందురు. వీరుగాక కొందరధికారులును, అనధికారులును సభ్యులుగా చేరబడుదురు. నుండు స్థాపింపబోవు ప్రభుత్వస్థానిక శాఖాకార్యదర్శి యీసంఘమునకు కార్యదర్శిగానుండవలెను.

యుద్ధానంతర సమస్యావిషయక నిన్న యీ సంఘముయొక్క కర్తవ్యము, ఆవిషయము లేవన గా! పరిశ్రమలు, వ్యవసాయము, అడవులు, జనశక్తి, శాస్త్రపరిశోధనము, ప్రభుత్వకార్యక్రమము, ప్రజారోగ్యము, యంత్రవిద్య మొదలయినవి. మొత్తము పద్ధతియొక్క మూలసూత్రములనీ బోర్డు తయారుచేసి సదరు స్థాపింపబడినయుపసంఘములు చేసినపనిని మేళనముచేయును.

పన్నెండు సంఘముల స్థాపనము,

అధికార అనధికార సభ్యులుగల ఈక్రింద పేర్కొనబడిన ఉపసంఘములు స్థాపింపబడును—

(౧) నీటిపారుదల, యంత్రశక్తి (ఇందు నీటిపారుదలబోర్డు నిజాంసాగరాభివృద్ధిబోర్డు, కాపిటల్ ప్రాజెక్టుబోర్డు, నీటిబోర్డు, విద్యుచ్ఛక్తిబోర్డు, కరువుబోర్డు ప్రతినిధులు సభ్యులుగానుందురు.

(౨) ఇంజనీరింగు పరిశ్రమలు,

(౩) అల్పపరిశ్రమలు—గ్రామ, గృహపరిశ్రమలు

(౪) పైరెండు రకములు గాక ఇతరపరిశ్రమలు

(౫) ప్రభుత్వపు కట్టడములు. ప్రయాణసౌకర్యములు (రైల్వేలుగాక (ఇందు రైల్వే ప్రతినిధిసభ్యుడుగా నుండవలెను

(౬) శాస్త్రపారిశ్రామిక పరిశోధనము

(౭) విద్య (వ్యవసాయము, యంత్రవిద్య వేరుగా విచారింపబడవలెను.)

(౮) ఖనిజములు

(౯) గ్రామాభివృద్ధి విషయము గొప్పదిగాన వేరుసంఘము లుండవచ్చును.

(౧౦) మనుష్యులు

(౧౧) ప్రజారోగ్యము

(౧౨) ద్రవ్యము, నాణెములు, బ్యాంకులు, మారకము, వర్తకము.

తగినయధికారులను, అనధికారులను కేంద్రసంఘముపై సంఘసభ్యులుగా నియమించును. మరియు నీకేంద్రసంఘము రాష్ట్రము వెలుపలనుండు గొప్పశాస్త్రజ్ఞులను సహకారముకొరకుగాని, తాత్కాలిక ప్రభుత్వముకొరకుగాని కోరవచ్చును.

నూతనప్రభుత్వ శాఖాస్థాపనము.

ముందుచేయవలసిన పనియంతయు నీశాఖపై బడును.

ఈశాఖలో నీక్రిందియుపశాఖలుండును.

నీటిపారుదలయంత్రశక్తి

౨ ప్రభుత్వ కట్టడములు, [రైల్వేలుగాక] ఇతర ప్రయాణ సౌకర్యములు.

౩ శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనలు.

౪ యంత్రవిద్య, [ఇందు వ్యవసాయ విద్యభాగముగా నుండును.

౫ పారిశ్రామిక మార్పులు, పరిశోధనలు ఇందు రెండు విభాగములుగానుండును.

[అ] స్వల్పగ్రామ, గ్రామపరిశ్రమలు.

[ఆ] గొప్ప పరిశ్రమలు.

౬. మనుష్యులు

౭ వ్యవసాయము, అడవులు, పశువులు

౮ ఖనిజములు

ప్రభుత్వ ఇతరశాఖలతోపాటు స్థానికశాఖయు సమానప్రతిపత్తి కలదియై యొక కార్యదర్శి ఆధ్వర్యమున ఆయన యాబోర్డుకుసార్యదర్శిగను. వివిధసంఘముల పనులను, ఇతరశాఖలనుండి వలసిన సంగతులు అన్నియు నీకార్యదర్శి సభ్యుడు సేకరించి రాజ్యముయొక్క [illegible] [illegible]

[illegible]

ప్రభుత్వ [illegible] ఖర్చు [illegible] ప్రభుత్వము [illegible] వ్యయము [illegible]

ప్రథమసంవత్సరమున [illegible] వ్యయము [illegible] లక్షల [illegible]

(హైదరాబాదు సమాచారము)

నిజాంరాష్ట్రములో అమూల్యమైనభూగర్భ సంపద

౧౧౩౦ చ. మైళ్లు మూడుజిల్లాలలో పైమాయిషు చేయబడెను.

నల్లగొండ, మహబూబునగరు, గుల్బర్గా జిల్లాలలో కొన్నిభాగములలో చేసిన భూగర్భపరీక్షవలన అక్కడ చిల్లరగృహపరిశ్రమలకు పనికివచ్చు అభ్రకములభించునని తెలియుచున్నది. అంతేగాక యీక్రింది పరిశ్రమలకు ఉపయోగించు వస్తుజాలముకూడ దొరుకునని యీపైమాయిషీవలన తెలియును.

౧ గ్లాసు పరిశ్రమ

౨ ఇండ్లలోపల, వెలుపలవేయు రంగుపూతల పరిశ్రమ.

3 సానెను బాగుజేయు పరిశ్రమ

౪ బట్టలసోడాపరిశ్రమ

౫ పింగాణి పరిశ్రమ

వికారాబాదు ప్రాంతములలో చవిటి, బంకమన్ను ప్రదేశమ్ములకను గొనబడెను. నల్లగొండ మహబూబునగరము, గుల్బర్గా జిల్లాలయందు ౧౩౫౦ ఫ. లో ౧౧౩౦ చదరపు మైళ్ళ ప్రదేశములలో భూగర్భపరీక్ష జరిగెను. యీపైమాయిషీవలన చిల్లర గృహపరిశ్రమలకు పనికివచ్చు అభ్రకపు నిలువలు కనుగొనబడెను. పరిగి, కొడంగల్లుతాలూకాలలో ఉన్న ఇండ్లు కట్టురాయి కొరకు ప్రదేశములను పెద్దశిలాస్తంభములను రాతి పలకలును దొరకెను. రాతినమూనములలో గ్లాసు పరిశ్రమకు పనికివచ్చు తెల్లకంకరకూడ దొరకెను.

నందిగామమిర్యు, రాయచూరు, రాజోళిగ్రామములలో దొరకు మెత్తని ఇసుకరాళ్ళు, సాన రాయిగ పనికివచ్చును. కొడంగల్లు అక్కడి ప్రాంతములలో అక్కడక్కడ పొరలుగా దొరకు ఇసుకరాయి ఇండ్లు కప్పుటకు ఉపయోగపడుటకు జమ చేయబడెను. రాయచూరులో దొరకు ఇసుకరాయి పరీక్షింపబడగా సామాన్యమైన గ్లాసు పరిశ్రమకు పనికివచ్చునని తెలిసెను.

దోర్లకిన్నఖానిలో ముఖ్యమైనవి.

అనేకరంగులు కలిగి పొరలుగాను, ముద్దలుగాను దొరకు సున్నపురాయి తీయబడి సాబాదుఅను పేరుతో విక్రయమునకు పంపబడుచున్నది. దక్కను అగ్నిపర్వత ప్రాంతములలోని యెర్రనేలస్థలములయందు దొరకు రంగులు మెత్తని బంకమన్ను. పూతరంగులు తయారుచేయుటకు ఉపయోగపడును.

వివిధ అగ్నిపర్వతముల మధ్యనుండు ప్రదేశములకు సంబంధించిన పలువిధములైన రంగులుగల బండలు రాళ్లను కోయుపరిశ్రమకు ఉపయోగము లుగానున్నవి.

చించోళితాలూకాలో చాలచవిటిమన్ను (ఫుల్లర్సుఎర్తు) కుప్పలుకుప్పలుగా దొరకును. ఇది జిడ్డును పోగొట్టుగుణము కలిగి సానెను బాగుచేయు పరిశ్రమకు ఉపయోగపడును. సన్ననిగీటలు మొదలు ౨ అడుగుల వెడల్పుగల పొరలవరకు గనిజమున్నపుమొత్తముల దేవరకొండతాలూకాలో కనుగొనబడెను. ఇదియేలావిస్తృతమైన సీసమువలెను న్నది. వస్తురీత్యా అచ్చమున్నపురాయి (నూరు పర్సంట్ సి.ఎ.సి.౦౩), బట్టలసోడాను తయారుచేయుటకు పనికివచ్చుముడిపదార్థముగా భారత దేశములో పరిగణింపబడుచున్నది.

ఎర్రరాతినేలలో సీసముతోగలిపి స్వల్పముగ ఫ్లూరైట్ కూడ కనుగొనబడెను. లోహశాస్త్రమున ఇది హైడ్రోఫ్లోరిక్ ఆసిడ్ తయారు చేయుటలోను, పింగాణిపరిశ్రమలోను ఉపయోగపడుచున్నది.

చారకొండవద్ద ఒక మైలు పొడవునున్న రాతికొండలో అనేక సైకత ఖనిజాసమూహము తెల్లరూపమున నున్నది.

వివిధరంగుల బంకమన్ను

వికారాబాదుప్రాంతములో దొరకు బంకమన్నుయొక్క పరీక్ష ప్రారంభింపబడెను. వికారాబాదుసమీపమున్న అగ్నిపర్వతములపై భాగములో చిల్లులుచిల్లులుగానుండు యెర్రరాతి ప్రదేశముల క్రింద అనేకరంగులుగల ౪౫ అంగుళములుగలవి శుద్ధబంకమన్ను మధ్యగత్తలుగ, ముద్దలుగ దొరకు మొదలుకొని ౧౩౫ అంగుళముల దళసరిగల రంగులకు పనికివచ్చు మెత్తనిమన్ను దొరకును, ఈగిత్తలు సగటున ౧౩ అంగుళముల దళసరిగనున్నట్లు తెలుపవచ్చును. ఈరంగులు నీలిరంగు, పసుపుపచ్చ, ఎరుపు, ఊదా, తెలుపు, మొదలగురంగులు కలిగియున్నవి. పింగాణి, యుద్దాల, ఇటుకలు, పెంకులు, చక్కమాను, పలకలలో నికోండ్రలో ఉపయోగమునున్న దొరకెను. కనుక ౫౫.౦౦౦ టన్నుల యున్నమన్ను, ౧౦.౦౦౦ టన్నుల పసుపుపచ్చమన్ను దొరుకునట్లు అంచనా వేయబడెను. వివిధప్రాంతముల నుండివచ్చు నమూనాలపరీక్షింపగా ఈరకమైన మన్ను, ప్రాతరంగులు, సానెబాగుచేయుట పింగాణిపాత్రలుతయారుచేయుట మొదలగుపరిశ్రమలకు ఉపయోగపడునట్లు సూచింపబడెను.

పారిశ్రామికులకు సహాయము

పై శాఖవారుచేసిన ఇతరపని యీక్రింద తెలుపబడినది—

పారిశ్రామిక, వాణిజ్యశాఖలు, యుద్ధసరఫరా బోర్డు, సింగాణిపాత్రలు పరిశోధకసంఘము జాతీయపారిశ్రామికబోర్డు, మొదలగువారి వద్దనుండి వచ్చువిచారణకు తగుసమాధానము లివ్వబడెను.

రాష్ట్రమునందున్న ఖనిజపటము, ఇప్పటివరకు జరిగినపనితోకూడ తయారుచేయబడెను. ఇచ్చటప్రోగుచేయబడినట్టియు, బయటనుండివచ్చినట్టియు సమస్తఖనిజజాలమును రసాయన శిలాపరిశోధనాలయములలో పరీక్షింపబడెను. హైదరాబాదు పారిశ్రామికప్రదర్శనములలో, ఆర్థికఅవసరములకు పనికివచ్చుకొన్ని లోహములు, ఇప్పకట్టుటకు పనికివచ్చు కొన్నిరాళ్లు, ఫోటోలు, మ్యాపులు, పటములు నమూనాలు, ప్రదర్శింపబడెను. ఈప్రదర్శనము చాలమందిని ఆకర్షించి ఈవిషయములలో అభినివేశమున్నవారివద్దనుండి అనేకప్రశ్నలు వచ్చెను. ఔరంగబాదులో జరుగబోవువ్యవసాయ ప్రదర్శనములో ప్రదర్శించుటకైవివరణ చీట్లతో నమూనాలు పంపబడెను.

భూగర్భ శాస్త్రవిషయక సారస్వతము

ఈశాస్త్రమునకుసంబంధించినవెగపుస్తకములుకొని గ్రంథాలయములో జేర్చబడెను. ఈ శాఖ ౯౭ పత్రికాసంచికలకు బదులుగా ఎలా దేశీయ, విదేశీయప్రచురణములు గ్రహింపబడెను. హైదరాబాదుజియలాజికల్ జర్నల్ యొక్క అనేకప్రతులు అమ్మబడెను; పంచిపెట్టబడెను, పత్రికయొక్క ౪౦॥౪ భాగము ప్రచురణను పూర్తి అయ్యెను. గోరఖ్‌పూరులో కాశీలోజరిగిన అఖిలభారతశాస్త్రమహాసభకు ఈక్రిందివిషయములపై ఉపన్యాసములు చదువుటకై పంపబడెను.

(౧) వికారాబాదువద్దనున్న దక్కనుప్రాంతముల మధ్యప్రదేశమున పారిశ్రామిక లోహ సామగ్రి దొరకుట.

(౨) గుల్బర్గాజిల్లా చెంచోళి తాలూకాభాగములలో చవిటిమన్ను (Fuller's Earth)

(౩) ఇండియాలోని మ్యాంగనీసుల అభివృద్ధి కొరకు చేయవలసిన కర్తవ్యము.

(౪) నల్లగొండజిల్లాలో సీసముదొరకుట.

—హైదరాబాదు సమాచారము



భారతదేశానికి క్రొత్తప్రధానసేనాని

భారతదేశానికి జనరల్ వావెల్ గారి స్థానంలో క్రొత్తప్రధానసేనానిగా జనరల్ ఆచిన్‌లెక్ గారు నియుక్తులైనారు.

చందా వివరాలు
సం॥రము చందా ౭ పావలి రూపాయలు
ఆరు నెలలకు „ ౩-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సం॥చందా కల్దారు
విడి పత్రిక ౦-౧-౬
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 15 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 28-6-1943

క్రొత్త వైస్రాయిగారి జీవిత చరిత్ర

భారతదేశమునకు వైస్రాయిగ నియుక్తులైన సర్ ఆర్చిబాల్డు వావెల్ గారికిపోయిన మే నెలలో ౬౦సంవత్సరాలు తీరినవి. వారు నైలునది యుద్ధములలో ప్రసిద్ధి కెక్కిన, ఆఫ్రికా యుద్ధములలో ప్రముఖ సైనికుడుగ పనిచేసిరి. వావెల్ గారి తండ్రికూడ మంచిపేరు కెక్కిన బ్రిటిషు సేనాధికారి.

వావెల్ గారు మధ్యప్రాచ్యమను ప్రదేశములో జనరల్ ఆలెన్బీగారి సేనయందు జనరల్ స్టాఫ్ ఆఫీసరుగ ౧౯౧౭-౧౯ సం॥లో టర్కీవారితోటి యుద్ధములో పనిచేసిరి.

ఈ యుద్ధములో వావెల్ గారు బ్రిటనుకు యుద్ధములో మొదటికాల్పులలో విజయమునొసగిరి. ఆఫ్రికాలో పడమటి ఎడారిలో జరిగిన మొదటి గొప్ప వివాదములో వారు ఒకలక్ష ౫వేల మందిగల ఇటాలియను సేనను ఓడించిన తర్వాత గ్రీసుపై జర్మనుల దండయాత్ర మొదలౌనుటకై వావెల్ గారు తమ సేనలో నొకభాగమును మార్చవలసిన అవసరము కలిగెను. వావెల్ గారు ఆఫ్రికాలో పడమటి ఎడారిలో గెలిచియుండిన సిరనైకాలో కొంతవరకు మాత్రమే రక్షణపొందినట్టియు, సరియైన యుద్ధ పరికరములు లేనట్టియు సేనను ఉంచిపోవలసివచ్చెను. అప్పుడు ఇటాలియను సేనల తోడుగా జర్మను సేనవచ్చి బ్రిటిషు సేనను ఈజిప్టు వైపు త్రిప్పికొట్టెను, తర్వాత వావెల్ గారు బర్మాలో ఆక్యాబును చేరవలెనని చేరలేకుండ ఆగస్టులో బ్రిటిషు సేనను తిరుగ రప్పించినారు.

వావెల్ గారు సేనలో చేరి దక్షిణ ఆఫ్రికాయుద్ధములో పనిచేసిరి. తర్వాత, ౭ ఏండ్లకు ఇండియా సరిహద్దులలో యుద్ధమునందు పాల్గొనిరి. ... బి. ఏ. అయిన తర్వాత ... రష్యాకు పోయిరి. ... రష్యను సేనతో నుండిరి. తర్వాత ౨౦ ఏండ్లకు మరల రష్యాకు బ్రిటిషు సైనిక ... నాయకుడుగ రష్యాకు పోయిరి.

౧౯౪౦ జూలైలో వారు ఆఫ్రికాలో ఎడారి యుద్ధ పోరాటపు చర్యలను ప్రారంభించిరి. సిరి ... ఆక్రమించిన తర్వాత ఇండియాకు ప్రధాన సేనానిగవచ్చిరి. తర్వాత ౫ నెలలకు వారు నైఋతి పసిఫిక్ ప్రదేశములందు బ్రిటిషు మిత్రమండలి సేనల

బొంబాయి-కలకత్తా మెయిలు ప్రమాదపు అభియోగము

నలుగురు రైల్వే ఉద్యోగులపై చర్య

ఇటీవలలో బొంబాయినుండి కలకత్తాకు పోవుచుండిన మెయిలు బండి జూను ౨వ తేది వేకువజామున ఒక గూడ్సుబండితో ఢీకొనుటవల్ల జరిగిన మరణముల సంగతియు. గాయముల సంగతియు తెలిసినదే. ఆవిషయమై రైల్వే అధికారులు పరిశోధనచేయించిన తర్వాత ఇప్పుడు అకోలా అసిస్టెంటు స్టేషన్ మాస్టరు అగు టి.యం. దావే, మాల్ గాడిగార్డు అగు యల్. పటంకర్ (భూసావల్), మెయిలుబండి డ్రైవరు అగు ఏ.యం. గాటింగు, అకోలా సిగ్నలర్ అగు యం.ఏ.జలీల్ — అను నలుగురు రైల్వే ఉద్యోగులపై శాసనవిరుద్ధచర్య చేసెను, కావలెనని అలక్ష్యము చేయుటచేతను జనుల క్షేమమునకు ఉపద్రవమును కలిగించిరను నేరమునారోపించి రైల్వే శాసనములోని ౧౦౧.౧౨౮ దఫాల క్రింద అకోలా రైల్వే మేజిస్ట్రేటు కోర్టులో ముర్తజాపూరు రైల్వే సబ్ ఇన్స్పెక్టరు అగు యన్.డి. కాకర్ గారు అభియోగపత్రమును జూను ౨౨వ తేదిన ప్రవేశపెట్టినారు.

నేరముయొక్క వివరణము క్రిందివిధముగ తెలుపబడినది: —

"జూను ౨వ తేది వేకువజామున ౫౨ వాగనులు గలిగిన ఒక మాల్ బండి గుటంకర్ అను గార్డుతో అకోలా మీదుగాపోయి బోర్గువాడ సమీపమున్న ౩౭౨ మైలు రాతిని చేరేవరకు, ఆబండి బరువునులాగ లేక ఆగిపోయెను. బండి రెండు భాగములుగ చీలెను-డ్రైవరు ౩౦ వాగనులతో మాత్రమే బోర్గువాడ చేరెను. మిగిలిన వాగనులు రైలు పట్టాలపై నిలచిపోయినవి. గార్డు ఆనిలచిన పెట్టెల వెంటనుండి నిబంధనల ప్రకారము అవలంబింపవలసిన జాగ్రత్తలను అవలంబించలేదు.

ఇంతలో కలకత్తా మెయిలు వెనుకనుండి వచ్చి రైలు బాటపైనుండిన మాల్ డబ్బాలతో ఢీకొనెను, అందువల్ల మెయిలుయొక్క యింజిను, ౨ మూడవ తరగతి బోగీలు, ఒక ఇంటర్ తరగతి బోగి, ఒక డైనింగు కారు, నాలుగు మాల్ డబ్బాలు, ఒక బ్రేకువాన్ డబ్బా పూర్తిగా చెడిపోయినది. ౭౪మంది మరణించిరి. ౧౫౬ మంది గాయపడిరి.

అసిస్టెంట్ స్టేషన్ మాస్టరగు దావేగారు అలక్ష్యముతో నిబంధనల ప్రకారము వర్తించకపోయిరి. సిగ్నలర్ అగు జలీలు తన అధికారము లేని మెకానిజమును, కావలెనని అలక్ష్యముతో పనిచేసి మెయిలు బయలుదేరుటకు లైన్ క్లియర్ సిగ్నల్ ను (పట్టాలపై వేరే స్టేషనువచ్చువరకు మెయిలుకు అడ్డముగా ఏ ఆటంకమును గాని లేదనుగుర్తును) చేసెను. మెయిలు డ్రైవరు సరియైన దీపాలు లేకుండ, కావలెనని అలక్ష్యముతో అజాగ్రత్తగ నడిపించెను."

ఇందుకు ౭౧మంది సాక్షులు తెలుపబడిరి. నిందితులు జమానతుపై నిముసలలో నున్నారు.

కన్నిటికి ప్రధాన సేనానిగ జపానుతో పోరాటపు చర్యలను జరిపించుటకై నియుక్తులైరి.

సింగపూరు పతనానికి ౩౬ ఘంటలకు ముందు అక్కడి నౌకమూల స్థానమును క్రిందపడుటచే వావెల్ గారి ప్రక్కఎముకలు విరిగెను.

జపానీయులు బర్మాలోనూరేవరకు ఇండియాపైకి వారు రాకుండ చేయుటకై తగినరక్షణ సన్నాహములు జేయుటకు వావెల్ గారు ఇండియాకు రప్పించబడిరి.

వావెల్ గారు ఎంతటి చికాకుపరచే స్థితిలో కూడ చికాకుచెందక యుండువారని ప్రతీతి.

ముస్లింలీగు పూర్వసభ్యుని హిందూ పక్షపాతము

మదరాసు నగరంలో జూను ౨౦వ తేదిన ఒక బహిరంగసభలో ఇటీవల ముస్లింలీగు సభ్యత్వమునకు రాజీనామానిచ్చియుండెనట. యం. ఆల్లా పిచాయ్ గారు 'భారతదేశాన్ని బ్రిటిషువారు పాలించవలెనా' అను ప్రశ్నవచ్చినచో నాస బ్రిటిషు వారికంటె హిందువులే యిష్టము' అనిచెప్పిరి. ఇప్పుడు భారతదేశములో జైళ్ళ వెలుపలనుండు కాంగ్రెసువారలందరు కలిసి క్రొత్త పరిస్థితులనుబట్టి ఆలోచించి అవసరమనిపించుచో రాష్ట్రములలో ఇతర పక్షాలలో చేరి మంత్రివర్గముల నేర్పాటుచేయుటకు తీర్మానించవచ్చునని, ముందుగా ముసల్మానులు కోరునట్టి స్వయం నిర్ణయాధికారమునకు ఒప్పుకొని తర్వాత జైళ్ళలోనుండు కాంగ్రెసునాయకుల ఆమోదమును బడయుటకై యత్నించవచ్చునని, అప్పుడు ముస్లింలీగు సహకారముతో జాతీయ ప్రభుత్వ నిర్మాణము చేయవచ్చునని.

గొప్ప అన్నదానము

[స్వ-వి] సికింద్రాబాదు ౨౬ జూన్ ౧౯౪౩ సికింద్రాబాదునందలి జనరల్ బజారులోనున్న గద్వాలదుకాణము యజమానులగు మహారాజశ్రీ ... య్యగారి కృష్ణయ్యగారు రెండుమాసములనుండి ప్రతిదినము సుమారు ౨౦౦మందికిపైగా బీదలకు సంతృప్తిగా అన్నదానము చేయుచున్నారు. రేపటిదినముతో యీ దానవ్రతమును పూర్తిచేయుచు మూలాగారు అన్నదానముతో పాటు వస్త్రదానముగూడ చేయునట్లు తెలియుచున్నది. ఈ కరవు దినములలో యింతటి సత్కార్యమును చేయుచున్న వీరి ఔదార్యము మిక్కిలి ప్రశంసనీయము. భగవంతుడు వీరికి ఆయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించుగాక.

మనుష్యుని యొక్క హక్కులు- అతని పౌరసత్వవిధులు

క్రీ॥ శ॥ 13 వ శతాబ్దాంతమునుండియే "పౌరసత్వపు హక్కుల" విషయమున ప్రజలు మాట్లాడుకొనజొచ్చిరి. నిరంకుశులును, భోగలాలసులును అగు ఫ్రెంచిప్రభువులపై అసమ్మతి ప్రబలి 1789 సంవత్సరమున 16వ లూయీ పరిపాలనలో ఫ్రెంచివిప్లవము జరిగి తత్ఫలితముగా "స్వాతంత్ర్య, సమానత్వ, సౌభ్రాతృత్వము"ల కాంక్ష ఏర్పడెను. యివి మనుష్యులయొక్క హక్కులని విశదీకరింపబడి అప్పటినుండియు నాగరిక దేశము లన్నిటను అంగీకరింపబడినది. ము.ఘు.వ. నిజాం రాష్ట్ర ప్రజలు యీ హక్కుల ననుభవింతురు.

ఈ హక్కులతో పాటు, తాను నివసించుచున్న రాష్ట్రముపట్ల నిర్వర్తించవలసిన విధులు కొన్ని ప్రతిపౌరునికి యున్నవి. యీవిధులు, నాగరికతతో సమానవయస్కములై యున్నవి. బహుకాలము క్రిందట సోక్రటీసు నీటినిగురించి మాట్లాడిన, ... పౌరుని అస్తిత్వమునకుగూడ కారణములు. అతని స్వాతంత్ర్యమును ధనప్రాణములను రక్షించుటకు రాష్ట్ర ప్రభుత్వము బాధ్యతవహించినప్పుడు పౌరుడు ... శాంతి భద్రతలను కాపాడుటయందు ప్రభుత్వమునకు సహాయము చేయుటయేగాక, తనతోడి పౌరుల ధనప్రాణములకు అపాయము కలిగించు దుష్కార్యముల నరికట్టవలయును.

ప్రాలను పైన వివరింపబడిన ... "హైదరాబాదు రాష్ట్ర ప్రజాక్షేమసంఘము" అంటే ప్రజలు ... భావము గాదు. కాని మనము ప్రస్తుతమున్న సంధి సమయములో ... దీనివ్యవస్థాపన జరిగినది. మనము ప్రతిదినము బ్రిటిషు ... శత్రువు పట్టణములనుండి ... యిండ్లను నగరములను ధ్వంసముచేయుట. ... విధ్వంసక కృత్యముల విషయమును మిక్కిలి శ్రద్ధతో తెలుసుకొనుచుందుము. వీటిఫలితముగా ఆనేకమంది అమాయకప్రజలు పెక్కు కష్టనష్టముల పాలైనారు. కొందరు ప్రాణములు కోల్పోయినవి. కొందరికి నివసించుట కిండ్లులేవు. హైదరాబాదురాష్ట్ర వాసులారా! యిట్టి ... విధ్వంసక కృత్యాలను యింతవరకు ... ప్రభుత్వము ఎల్లప్పుడు నిజముగా చేయుచున్నది. కాని హైదరాబాదు ... యిట్టిసంఘటనల నెదుర్కొనుటకై సన్నద్ధులై యుండవలసి మిక్కిలి ఉచితముగాను ... యుండును.

పౌరుడు తనరాష్ట్రముపట్ల నిర్వర్తించవలసిన విధులలో యివికొన్ని మాత్రమే. వీనిద్వారా తన ధన ప్రాణములను రక్షించుకొనుచు నియమబద్ధముగాను శాంతియుతముగాను జీవితమును గడుపుటకు వీలుండును.

హైదరాబాదు ప్రజాక్షేమ సంఘము
వారిచే ప్రకటితము

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.